తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri


సంపుటి: 2 సంచిక: 240 పేజీలు : 04 ఆదివారం 22 -12- 2024 వెల: 3 రూ/.

D NEWS

ఏడో రోజు ప్రారంభమైన శాసన సభ సమావేశాలు

- రైతు భరోసాపై చర్చ


2లో..



# ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోతున్నాం

## - అసెంబ్లీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఒప్పుకున్నారు. అయితే అందులో కారణాలను కూడా రేవంత్ రెడ్డి వివరించారు. తమ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోవటానికి ప్రధాన కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రైతు భరోసాపై చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో రాష్ట్ర సంపద మొత్తం బీఆర్ఎస్ గూటికే చేరిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికిప్పుడు ఆ పార్టీ తలచుకుంటే రాష్ట్రానికి ఉన్న రూ.7 లక్షల కోట్ల అప్పు కట్టేయగలదంటూ రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు.అధికారంలో ఉన్నన్ని రోజులు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కదాన్ని వ్యాపారంగానే మార్చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ రైతుల వడ్డీలకే సరిపోయిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల భారంతో తమకు అప్పగించినట్టుగా



రేవంత్ రెడ్డి తెలిపారు. 16 మంది ముఖ్యమంత్రులు కలిసి రూ.72 వేల కోట్ల అప్పులు చేసి అనేక ప్రాజెక్టులు చేపడితే గత పదేళ్ల కాలంలోనే లక్షల కోట్ల అప్పులు చేసి కూలేశ్వరం ప్రాజెక్ట్ కట్టిందంటూ ఎద్దేవా చేశారు. తీరా చూస్తే ఆ ప్రాజెక్టు ద్వారా కొత్తగా కేవలం 50 వేల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వాళ్లు చేసిన అప్పుల వల్లే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేయలేకపోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి

2లో..

# అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా

## - 8 కీలక బిల్లుల ఆమోదం



**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ సమావేశాలు శనివారం నాడు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొదట శాసనసభ, తరువాత శాసన మండలి సెషన్ ముగిసింది. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగిన శాసనసభ సమావేశాలు ముగిశాయి. మొత్తం 37 గంటల 44 నిమిషాల పాటు శాసనసభ జరిగింది. మొత్తం సభ్యులలో 71 మంది సభ్యులు సభలో మాట్లాడారు. శాసనమండలి 28.3 గంటలు జరగగా, మండలిలో సభ్యులు 38 ప్రశ్నలు వేయగా వాటికి సంబంధిత సభ్యులు సమాధానం ఇచ్చారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో 8 బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది అని పేర్కొన్నారు.

### అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులివే..

పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, భూ భారతి 2024, తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లుకు ఈ సమావేశాల్లో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది.'గురుకులాల్లో మౌలిక సదుపాయాలు, తెలంగాణ ప్రభుత్వ అప్పులు, రాష్ట్ర టూరిజం పాలసీ, రైతు భరోసా లాంటి ముఖ్యమైన అంశాలపై చర్చించాం. మహిళా యూనివర్సిటీకి గత ప్రభుత్వం చట్టబద్ధత కల్పించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వీరనారి చాకలి ఐయిలమ్మ పేరిట మహిళ యూనివర్సిటీకి చట్టబద్ధత కల్పించింది. తెలంగాణ తల్లి విగ్రహం పైన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. సభ నిర్వహణపైన మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ సభ్యులకు లేదు. తెల్లవారుజామున 3 గంటల వరకు మేం సభను నడిపాం. మా చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. మేం ఎక్కడా పారిపోలేదు. శిక్షణా తరగతులకు రాకుండా బీఆర్ఎస్ పారిపోయింది. శిక్షణా తరగతులకు గైర్హాజరుతో స్పీకర్, మండలి ఛైర్మన్ పైన బీఆర్ఎస్ సభ్యులకు ఉన్న గౌరవం ఏంటో తేలిపోయింది.ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని ఎన్నికల సమయంలో చెప్పాం. ఇప్పుడు అసెంబ్లీలో తెలంగాణ భూభారతి చట్టాన్ని ప్రవేశ పెట్టి, ఆమోదింపచేశాం. రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు, కొత్త కార్పొరేషన్ల బిల్లును తీసుకొచ్చాం. ప్రతిపక్ష పార్టీ సభ్యుల సలహాలు సూచనలతో ముందుకు వెళ్లాం. ప్రజాస్వామిక పద్ధతిలో యేడాది నుంచి ఒక్క సస్పెన్షన్ లేకుండా సభను నిర్వహించాం. అధికార పార్టీ కాంగ్రెస్ సభ్యులు మొత్తం 6.23 గంటలు మాట్లాడారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు 5.6 గంటలు మాట్లాడగా, బీజేపీ సభ్యులు 3.20 గంటలు, ఎంఐఎం సభ్యులు 3.39 గంటలు మాట్లాడగా, సీపీఐ సభ్యుడు కూనంనేని 1.56 గంటలు సభలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వరని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు. దీనిపై సభలో అన్ని పక్షాల అభిప్రాయం తీసుకున్నాం. ప్రతిపక్షం కోరిక మేరకు గురుకులాల్లో సదుపాయాల పైన చర్చించాం.హైడ్రా పై ప్రభుత్వ ఆలోచన విధానాన్ని, ప్రతిపక్షాల అనుమానాలకు సభలో సమాధానం ఇచ్చింది. మూసి ప్రక్షాళన లో పేదలకు అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశాం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమావేశాలు నిర్వహించాం. స్పీకర్ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు సభను అడ్డుకోవడానికి చేసిన ప్రయత్నాలను ఖండిస్తున్నాం. అధికార పార్టీ

2లో..

## రైతు భరోసాపై క్లారిటీ ఇవ్వండి




**హైదరాబాద్** రైతుభరోసా పథకం అమలుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. ఈ సంక్రాంతి నుంచి రైతుభరోసా పంట పెట్టబడి సాయం అందిచనున్నట్లు మంత్రి తుమ్మల ప్రకటించారు. సాగులో ఉన్న భూములకు రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. గతంలో సాగులోని భూములకు సైతం రైతుబంధు అమలు

2లో..

## నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారు

### - రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై అల్లు అర్జున్ రియాక్షన్



**హైదరాబాద్** 'పుష్ప 2' పెయిడ్ ప్రీమియర్ రోజు సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందిన విషయం అల్లు అర్జున్ కు తెలుసు అని, ఆయనకు ఏసీపీ చెప్పినప్పటికీ వినిపించుకోలేదని అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. బన్నీ అరెస్ట్, జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత సినీ ప్రముఖులు అల్లు ఇంటికి వెళ్లడంపైనా విమర్శలు

2లో..

## నేను సీఎంగా ఉన్నంత కాలం

# మీ ఆటలు సాగవు

- టాలీవుడ్ కు రేవంత్ వార్నింగ్
- సంధ్య థియేటర్ ఘటనకు అల్లు అర్జున్ కారణమన్న రేవంత్
- కోమాలో ఉన్న చిన్నారిని ఒక్క సినీ ప్రముఖుడు కూడా పరామర్శించలేదు
- సినీ నటుడిని అరెస్ట్ చేస్తే రాద్ధాంతం ఎందుకని ప్రశ్న
- మహిళ మృతి చెందినా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లలేదన్న రేవంత్
- అల్లు అర్జున్ ను డీసీపీ బలవంతంగా కారు ఎక్కించారని వెల్లడి
- బయటకు వచ్చిన తర్వాత కూడా కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపారని ఆగ్రహం



**హైదరాబాద్** సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఓ సినీనటుడిని అరెస్ట్ చేస్తే ఇంత రాద్ధాంతం చేస్తున్నారని రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని చెప్పుకొచ్చారు. పుష్ప 2 ప్రీమియర్ షో కోసం సినిమా బృందం అప్లికేషన్ పెట్టుకుంటే పోలీసులు తిరస్కరించారు. సంధ్య థియేటర్ దగ్గర ఒకటే దారి ఉందని హీరో, హీరోయిన్లు రావటం వల్ల అభిమానులను కంట్రోల్ చేయలేమని పోలీసులు స్పష్టంగా తెలియజేశారని చెప్పుకొచ్చారు. అయినా సరే డిసెంబర్ 4న హీరో, హీరోయిన్లు థియేటర్‌కు వచ్చారు. హీరో కారులో వచ్చి సినిమా చూసి సైలెంట్‌గా వెళ్లిపోతే సరిపోయేదని కానీ రోడ్డు షో చేసుకుంటూ రావటం వల్లే ఇంతా ఘోరం జరిగిందని రేవంత్ రెడ్డి వివరించారు. హీరో థియేటర్‌లోకి వెళ్లే సమయంలో అభిమానులు ఒక్కసారిగా ఆయనను చూసేందుకు ఎగబడ్డారని ఆ సమయంలో హీరో ప్రైవేటు సైన్యం సుమారు 50 నుంచి 60 మంది బౌన్సర్లు అభిమానులను ఇష్టారీతిన తోసేశారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదే తోపులాటలో హీరో బాల్కనీలోకి వెళ్లి కూర్చోగా టికెట్లు కొన్నవాళ్లు, కొనని వాళ్లు అందరూ కలిసి థియేటర్ లోపలికి ఎగబడ్డారు. అప్పటికే థియేటర్ బయట తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో రేవతి, తన కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారని అది చూసి పోలీసులు వాళ్లను బయటకు తీసుకొచ్చి సీపీఆర్ చేశారని కానీ అప్పటికే ఆ మహిళ ప్రాణాలు కోల్పోగా, పిల్లాడు కోమాలోకి వెళ్లిపోయాడని పేర్కొన్నారు. తొక్కిసలాటలో కన్నబిడ్డను పట్టుకుని తల్లి చనిపోయిందని కుమారుడు ఇప్పటికీ చావుబతుకుల్లో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.బయట నెలకొన్న పరిస్థితులను గమనించి పోలీసులు ఆ హీరోను తిరిగి పంపించాలని థియేటర్ యాజమాన్యానికి చెప్తే పట్టించుకోలేదని పోలీసులను కూడా లోపలికి వెళ్లనివ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అప్పటికీ డీసీపీ హీరో దగ్గరికి వెళ్లి బయట పరిస్థితి చేయిదాటిపోయిందని మీరు వెంటనే తిరిగి వెళ్లిపోవాలని చెప్తే సినిమా అయ్యేంత వరకు ఉండి వెళ్తానంటూ అక్కడే కూర్చున్ననాడని చెప్పుకొచ్చారు. ఇప్పటికిప్పుడు వెళ్లకపోయే అరెస్ట్ చేసి జైలుకు తీసుకెళ్లాల్సి వస్తుందని డీసీపీ హెచ్చరిస్తే అప్పుడు ఆయన వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యాడన్నారు. ఆ వెళ్లిపోవటం కూడా సైలెంట్‌గా కారులో కూర్చొని వెళ్లకుండా రూఫ్ టాప్‌లో నుంచి అభిమానులకు అభివాదం చేసుకుంటూ వెళ్లాడని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సినీ నటుడిని పరామర్శించడానికి హీరోలంతా క్యూ కట్టారని కానీ, చావు బతుకుల్లో ఉన్న బాలుడ్ని మాత్రం ఎవరూ పరామర్శించలేదన్నారు. అల్లు అర్జున్‌కు కాలు పోయిందా కన్ను పోయిందా దేనికి పరామర్శలని ప్రశ్నించారు. ఆస్పత్రిలో ఉన్న బాలుడిని మాత్రం ఎందుకు పట్టించుకోరని నిలదీశారు. సినిమా వాళ్లు వ్యాపారం చేసుకోవాలని కానీ ప్రాణాలతో చెలగాటం ఆడితే మాత్రం అస్సలు ఊరుకునేది లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

తాను సీఎంగా ఉన్నంత కాలం టికెట్ రేట్లు, బెన్‌ఫిట్ షోలు ఉండవని బల్లగుద్ది చెప్పారు. మరోవైపు తాము అధికారంలో ఉన్నంత కాలం మీ ఆటలు సాగవంటూ సినిమా వాళ్లకు మాస్ వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.

## టాలీవుడ్‌పై 'పుష్ప 2' ఎఫెక్ట్

### - బెనిఫిట్ షోలు ల్లేవ్, టికెట్ రేట్లూ పెరగవ్



హైదరాబాద్ సంధ్య 70 ఎంఎం థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన రేవతి కుటుంబానికి తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. తొక్కిసలాటలో తీవ్ర అస్వస్థతకు గురై కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్ ను చూసేందుకు మంత్రి కోమటిరెడ్డి సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. బాలుడు శ్రీ తేజ్ తండ్రికి రూ.25 లక్షల చెక్ అందించారు మంత్రి కోమటిరెడ్డి. శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి బాలుడి తండ్రికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షల చెక్

2లో..

## మహారాష్ట్ర మంత్రులకు శాఖలు కేటాయింపు

### - సీఎం ఫడణవీస్ వద్దే హోంశాఖ



**ముంబై** మహారాష్ట్రలో మంత్రులకు శాఖలను కేటాయించింది కొత్తగా కొలువుదీరిన మహాయుతి ప్రభుత్వం. కీలకమైన హోం శాఖను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ నిర్వహించనున్నారు. అంతేకాకుండా సాధారణ పరిపాలన, విద్యుత్, న్యాయ,

2లో..

# సిసి కెమెరాలు నిఘా నేత్రాలు

## నేరాలను నియంత్రించడానికి సిసి కెమెరాలు ఎంతో దోహదపడుతాయి..




**శేరిలింగంపల్లి,అక్షరగళం:**హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 2 వెల్ఫేర్ అసోసియేషన్ నందు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మియాపూర్ సిఐ శ్రీ.క్రాంతి కుమార్,ఎస్.ఐ నర్సింహా రెడ్డి తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి కెమెరాల ద్వారా నేరస్తులను పట్టుకోవడంలో పోలీస్ శాఖ వారికి ఒక ఆయుధంగా మారిందని,నేరాలను అరికట్టడంలో సిసి కెమెరాలు ప్రధానపాత్ర పోషిస్తుందని,సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా ప్రశాంత వంతమైన వాతావరణంలో జీవించొచ్చు అని తెలిపారు...కాబట్టి ప్రతి ఒక్కరు తమ తమ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సంక్షేమ సంఘం నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, వెంకట్ సుబయ్య, లక్ష్మయ్య, సుదర్శన్, కిష్టయ్య ,రాము, నవీన్, రవి, యాదగిరి, పాషా ,మల్లేష్, జనప్రియా నగర్ 2 అధ్యక్షులు పరమేష్, నగర్ 1 జయసూర్య, శివ కిషోర్, సత్యనారాయణ, కొండల్ రావు, బాలాజీ, లక్ష్మీ రెడ్డి, గౌరీ ప్రసాద్,కిరణ్,లింగ్ రెడ్డి,వెంకట్ రమణ, చందనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, ముజీబ్, రాజా,వాసి రెడ్డి, కులకర్ణి, డి.అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# రైతు భరోసాపై క్లారిటీ ఇవ్వండి

చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. తమ ప్రభుత్వంలో మాత్రం సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతుభరోసా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇక చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యుడు కేటీఆర్ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. రాష్ట్రంలో రైతుబంధు పథకం ప్రవేశపెట్టిన తరువాతే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు పెరిగిందన్నారు. అదనంగా కోటి ఎకరాల సాగు విస్తీర్ణం తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించటాన్ని తాము స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే పంట పెట్టుబడి సాయం ఎన్ని పంటలకు ఇస్తారు? ఏయే పంటకు ఇస్తారో? సభలో ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పత్తిలాంటి పంటలు ఒకటే సీజన్ పండుతుందని.. వాటికి పంట పెట్టుబడి సాయం ఎలా ఇస్తారో చెప్పాలన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన రైతుబంధుపై కూడా సమగ్రంగా చర్చ జరగాలని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యలు తగ్గాయని గుర్తు చేశారు. దేశంలో రైతులకు పంట పెట్టుబడి సాయం అందించిన తొలి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ప్రస్తుతం కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కూడా రైతు బంధుకు కాపీ అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ ప్రశ్నలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమాధానమిచ్చారు. రైతు భరోసా విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రకటించారు. ప్రజలు, ప్రతిపక్షం సూచనల ప్రకారం విధివిధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం రైతుభరోసాపై చర్చ జరుగుతోందని.. సభ్యుల సూచనల మేరకు సాయం అందిస్తామన్నారు. ఆ తర్వాత రైతుభరోసా పంట పెట్టుబడి సాయం ఎలా అందించేది వెల్లడిస్తామన్నారు. తమ ప్రభుత్వం కేవలం సాగులో ఉన్న భూములకే మాత్రమే పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. సభలో సభ్యుల సూచనలు తీసుకున్న తర్వాతే కేబినెట్ నిర్ణయం ద్వారా అమలు చేస్తామన్నారు.

## ఏడో రోజు ప్రారంభమైన శాసన సభ సమావేశాలు

హైదరాబాద్,: ఏడో రోజు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు.

రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు. శాసనమండలి ముందుకు నాలుగు సవరణ బిల్లులు వచ్చాయి. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల సవరణ బిల్లులు, పంచాయతీ రాజ్ సవరణ బిల్లు, భూ భారతి సవరణ బిల్లులు వచ్చాయి. ఇక హైదరాబాద్ అభివృద్ధిలో ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. హైదరాబాద్‌లో ఏడాదిలో మౌలిక వసతుల కల్పనపై చర్చించాలని తీర్మానం ఇచ్చింది. మహాలక్ష్మీ పథకంపై చర్చించాలని బీజేపీ వాయిదా తీర్మానం ఇచ్చింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

యాచారం అక్షరగళం :- మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన నీలం రాజు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. శనివారం ఆ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్ ఒక క్వింటాలు బియ్యం, నందివనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్ 5 వేలు, మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి 10 వేల రూపాయలను ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకం శంకర్, నీలం రవి, నాయకులు పంది జంగయ్య, సురిగి రాజేష్ గౌడ్ మల్కాపురం శ్రీకాంత్, ప్రవీణ్ శ్రీను, నరసింహ్మా తదితరులున్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోతున్నాం

ఈ అప్పే లేకపోతే అద్భుతాలు సృష్టించే వాళ్లమని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోవడానికి కారణం బీఆర్ఎస్ పాపాత్ములేనని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో సభలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయటంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

## అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా

కాంగ్రెస్ సభ్యులు 6 గంటలు మాట్లాడితే, బీఆర్ఎస్ నేతలు 5 గంటలు మాట్లాడారు. కానీ స్పీకర్ పైన దాడి చేయడానికి ప్రయత్నం చేయడం, కాగితాలు విసరడం వల్లనే వల్లనే మార్షల్స్ ను సభలో మోహరించాం. గత ప్రభుత్వం పెట్టిన నిబంధనలే అసెంబ్లీలో ఉన్నాయి. బీఆర్ఎస్ సభ్యులు వాళ్లు పెట్టిన నిబంధనలను వాళ్లే పాటించలేదు. సభను కొంత మంది సభ్యులు అడ్డుకున్నా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాలా ఓపిక గా వ్యవహరించి, చర్యలు తీసుకోకుండా అవకాశం ఇచ్చారు. ఎంత పెద్ద వారైనా మానవీయ కోణం మరిచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా ఇండస్ట్రీ ముఖ్యమే. వారి అభివృద్ధికి నిర్ణయాలు తీసుకున్నాం. కానీ థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన మహిళ కుటుంబాన్ని సినిమా వాళ్లు పరామర్శించలేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేయడం వాస్తవం అన్నారు.

## టాలీవుడ్‌పై ‘పుష్ప 2’ ఎఫెక్ట్

అందించారు. శ్రీ తేజ్ కుటుంబానికి అన్ని రకాల సహాయం అందిస్తామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.డిసెంబర్ 4న పుష్ప-2 ప్రీమియర్ బెనిఫిట్ షో చూడటానికి వెళ్లిన సమయంలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించింది. వారి కుమారుడు శ్రీ తేజ్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కొడుకు కోరడంతో రేవతి కుటుంబం సినిమా చూసేందుకు వచ్చారు. హీరో అల్లు అర్జున్ సంధ్య థియేటర్ కు రావడంతో తోపులాట జరిగింది. హీరో వచ్చిన సమయంలో ఆయన బౌన్సర్లు ప్రేక్షకులు, అభిమానులు అందరినీ తోసేశారు. పోలీసులు వద్దని చెప్పినా, హీరో కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుకుంటూ వెళ్లడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. శ్రీ తేజ్ ఆహారం తీసుకునే పరిస్థితి లేదని డాక్టర్లు తెలిపారు. రేవతి ఆత్ కు శాంతి కలగాలి. పోలీసులు పర్మిషన్ రిజెక్ట్ చేసిన తర్వాత అల్లు అర్జున్ రావడం వల్ల ఇబ్బందులు తలెత్తాయి. రేవతి భర్త భాస్కర్ కు ధైర్యం చెప్పడానికి, బాలుడ్ని చూసేందుకు హాస్పిటల్ కు వచ్చాను. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి రూ. 25 లక్షలు ఇచ్చాను. బాలుడి ఆరోగ్యం కోసం అయ్యే ఖర్చు బాధ్యత ప్రభుత్వం చూసుకుంటుంది. తెలంగాణలో రాబోయే రోజుల్లో బెనిఫిట్ షోస్ ఉండవు. ఏదైనా సందేశాత్మక సినిమాలు, దేశం కోసం తీసే సినిమాలు, తెలంగాణ చరిత్రపై సినిమాలు వస్తే అప్పుడు బెనిఫిట్ షోలకు అనుమతిపై ఆలోచిస్తాం. రేవతి భర్తకు చాలా అప్పులున్నాయి. పిల్లల ఖర్చు చూస్కునే ప్రయత్నం చేస్తాను. శ్రీ తేజ్ ఆరోగ్యం కుదుట పడేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పారు. శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగుపడి మాటలు వస్తాయో, లేదో చెప్పలేమని వైద్యులు చెప్పారని’ కోమటిరెడ్డి తెలిపారు. కిమ్స్ హాస్పిటల్‌లో శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించిన తరువాత మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ‘నేను కూడా పుష్ప 2 సినిమా చూశాను. అదేమైన దేశ భక్తికిగానీ, తెలంగాణ చరిత్రకిగానీ సంబంధించిన సినిమానా?. 3 గంటలు సినిమా చూసే సమయంలో మనం చాలా పనులు చేసుకోవచ్చు. మేం కూడా క్షమాపణ చెప్తున్నాం. సినిమాలతో యువత చెడిపోతుంది. మేసేజ్ ఓరియెంటెడ్ సినిమాలు అంటే వేరు. ఇకపై చారిత్రక, తెలంగాణ సినిమాలు చూస్తాను. ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు. సినిమా హీరోలు కచ్చితంగా నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. మీ సినిమాలకు, ఫంక్షన్లకు గానీ పోలీసులు పర్మిషన్లు ఇవ్వకపోతే సినిమా వాళ్ళు బయటకి వెళ్లొద్దు. సినిమా ప్రీమియర్లు అంటూ బయటకి వచ్చి ఓపెన్ టాప్ కార్లలో తిరగవద్దు. ఇంకోసారి ఇలాంటివి రిపీట్ కావొద్దు. తెలంగాణ ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహిస్తుంది. నిబంధనలకు అనుగుణంగా హీరోలు, ప్రొడ్యూసర్స్ పోలీసులకు సహకరించాలి’ అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.

## మహారాష్ట్ర మంత్రులకు శాఖలు కేటాయింపు


ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిసిటీ శాఖలు కూడా ఫడణవీస్ అధీనంలోనే ఉండనున్నాయి. మరోవైపు డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందేకు పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ, ప్రజా పనుల (పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్) శాఖల బాధ్యలను అప్పగించారు. మరో ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్‌కు ఆర్థికశాఖ, ఎక్సైజ్ శాఖలను అప్పగించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి చంద్రశేఖర్ భవంకులే రెవెన్యూశాఖ అప్పజెప్పారు. ఈ మేరకు గవర్నర్ ఆమోదం తెలిపారు. రాధాకృష్ణ- జలవనరులు (గోదావరి -కృష్ణ లోయ అభివృద్ధి కార్పొరేషన్), హసన్ మియాలాల్ - వైద్య విద్య, చంద్రకాంత్ సరస్వతి - ఉన్నత, సాంకేతిక విద్య, శాసనసభ వ్యవహారాలు, గిరీశ్ గీతా దత్తాత్రేయ మహాజన్ - జలవనరులు ( విదర్భ, తాపి, కొంకణ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), విపత్తు నిర్వహణ.

## నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారు

చేశారు. రేవతి ఇంటికి ఎవరూ వెళ్లలేదని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరు మృతి చెందారని చెబితే ‘మన సినిమా హిట్’ అని అల్లు అర్జున్ అన్నట్టు అసుదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. దీనిపై అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టారు. ఆయన ఏం చెప్పారంటే సంధ్య థియేటర్ దగ్గర జరిగింది దురదృష్టకరమైన ఘటన అని, అందులో ఎవరి తప్పు లేదని, అదొక యాక్సిడెంట్ అని అల్లు అర్జున్ చెప్పారు. జనాలకు మంచి ఎక్స్‌పీరియన్స్ అందించాలని అనుకున్నాం. పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వాలని అనుకున్నారు. “అదొక హ్యూమన్ యాక్సిడెంట్. ఎవరి కంట్రోల్ లో లేదు. రేవతి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. థియేటర్లకు వచ్చిన మనుషులను నవ్వించి బయటకు పంపించాలని అనుకునే వ్యక్తిని. థియేటర్ అనేది టెంపుల్ లాంటిది. అక్కడ యాక్సిడెంట్ జరిగితే నా కంటే బాధ పడే వ్యక్తి ఎవరైనా ఉంటారా? శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి ప్రతి గంటకు నేను అప్డేట్స్ తెలుసుకుంటున్నాను” అని అల్లు అర్జున్ చెప్పారు.సంధ్య థియేటర్‌లో అభిమానులతో కలిసి పెయిడ్ ప్రీమియర్ చూస్తున్న టైంలో బయట జరిగిన తొక్కిసలాట, అభిమాని రేవతి మృతి గురించి తనకు నిజంగా తెలియదని అల్లు అర్జున్ తెలిపారు. సినిమా (పుష్ప 2) పెద్ద సక్సెస్ అయినా సరే సక్సెస్ మీట్ పెట్టలేదని, ప్రోగ్రామ్స్ అన్నీ క్యాన్సిల్ చేశానని అల్లు అర్జున్ చెప్పారు. మూడేళ్లు కష్టపడి చేసిన సినిమా థియేటర్లో ఎలా ఉందో చూడలేదని ఆయన చెప్పారు. “నేను ఉన్న చోట ఘటన జరిగింది. అందుకు క్షమాపణలు కోరుతున్నాను. కానీ, అందులో నా ప్రమేయం లేదు. నేను అలా అన్నానని, ఇలా అన్నానని ఎవరెవరో ఏవేవో చెబుతున్నారు. కాళ్ళూ చేతులు విరిగిపోతే పర్వాలేదని అన్నానని అంటున్నారు. అటువంటి మాటలు విన్నప్పుడు బాధగా ఉంటుంది. నేషనల్ మీడియా ముందు అలా చెప్పడం నా క్యారెక్టర్ ను తప్పుగా చిత్రీకరించడం. నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తుంటే బాధగా ఉంది. నేను అందరినీ గౌరవిస్తా. నా గురించి తప్పుడు ప్రచారం జరుగుతుండటంతో క్లారిటీ ఇవ్వడానికి వచ్చాను” అని అల్లు అర్జున్ తెలిపారు.సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట, రేవతి మృతి దురదృష్టకరమైన ఘటన అని అల్లు అర్జున్ చెప్పారు. ఇంకా ఆయన మాట్లాడుతూ “మూడేళ్లు కష్టపడి చేసిన సినిమా. కోట్లకు విక్రయించాం అనుక నాకు ఓ బాధ్యత ఉంటుంది. సినిమా ఎలా ఉందో చూడాలని థియేటర్ కు వెళ్లాను. అంతే తప్ప బాధ్యతారాహిత్యంగా లేను. అదే థియేటర్ దగ్గరకు గత 20, 30 ఏళ్లుగా వెళ్తున్నాను. బోలెడు సినిమాలకు వెళ్లాను. ఎప్పుడూ ఇటువంటి ఇటువంటివి జగరలేదు” అని చెప్పారు. పోలీసు పర్మిషన్ లేకుండా సంధ్య థియేటర్ దగ్గరకు వెళ్లానని చెబుతున్నారని, అది పూర్తిగా అబద్ధం అని అల్లు అర్జున్ క్లారిటీ ఇచ్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ “పర్మిషన్ వచ్చిందని థియేటర్ యాజమాన్యం చెప్పారు. అందుకే వెళ్లాను. వెళ్లేసరికి పోలీసులు క్లియర్ చేస్తున్నారు. వాళ్ళ డైరెక్షన్ లో వెళుతున్నాను. ఒకవేళ పర్మిషన్ లేకపోతే పోలీసులు వెనక్కి వెళ్లిపొమ్మని చెప్పేవారు. అప్పుడు వెళ్ళిపోతాం. పోలీసులు క్లియర్ చేస్తుంటే పర్మిషన్ ఉందనుకుని వెళ్లాను. రోడ్ షో చేయలేదు. థియేటర్ దగ్గరకు కొన్ని మీటర్ల దూరంలో కార్ ఆగింది. ఒక పాయింట్ తర్వాత బోలెడు మంది జనాలు వస్తారు. ‘మీరు ఒక్కసారి చెయ్యి ఊపండి. వాళ్ళు వెళ్ళిపోతారు’ అని బౌన్సర్లు, పోలీసులు చెబుతారు. అందుకే హ్యాండ్ వేవ్ ఇస్తాం. సెలబ్రిటీలు ఎవరినైనా అడగండి వేవ్ చేస్తే ఫ్యాన్స్ కదులుతారు. వేలమంది ఫ్యాన్స్ వచ్చినప్పుడు కారులో కూర్చుంటే పొగరు చూపించినట్టు ఉంటుంది. నేను చెబితేనే ఫ్యాన్స్ అక్కడ నుంచి కదులుతారు” అని చెప్పారు. థియేటర్ లోపల బన్నీ దగ్గరకు పోలీసులు వెళ్లి రేవతి మృతి విషయం గురించి చెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. దానిని అల్లు అర్జున్ ఖండించారు. “నా దగ్గరకు ఏ పోలీస్ రాలేదు. నాతో ఏం చెప్పలేదు. మా మేనేజ్మెంట్ వచ్చి ‘బయట ఓవర్ క్రౌడ్ అవుతోంది. మీరు వెళ్లిపోండి’ అని చెప్పారు. పోలీసులకు ప్రాబ్లమ్ అవుతుందని చెప్పారు. సినిమా మొదలైన కాసేపటికి నా భార్యతో కలిసి నేను బయటకు వచ్చేశా. మరుసటి రోజు వరకు నాకు తెలియదు. రేవతి మృతి గురించి మర్నాడు తెలిస్తే షాక్ అయ్యా. నా కొడుకు, నా కూతురు థియేటర్ లోపల ఉన్నారు. అలా జరిగిందని తెలిస్తే ఎవరైనా సరే పిల్లల్ని తీసుకు వెళతారు కదా! నేను అలా చేయలేదు. పిల్లల్ని వదిలేసి నేను వెళ్ళిపోయా. అటువంటిది చనిపోయిన విషయం తెలిసి కూడా సినిమా చూశానని చెబుతున్నారు. రెండో రోజు రేవతి విషయం తెలిశాక మా వాసు (బన్నీ వాస్)కి ఫోన్ చేసి వెంటనే వాళ్ళను కలవమని చెప్పాను. నేను కూడా వెళ్లాలని అనుకున్నాను. నన్ను ఆస్పత్రికి రావొద్దని బన్నీ వాస్ అన్నాడు. తర్వాత నా మీద కేస్ ఫైల్ అయినట్టు తెలిసింది. అందుకే కలవలేదు. లీగల్ టీమ్ కలవొద్దని చెప్పలేదు. చిరంజీవి గారి ఫ్యాన్స్, కళ్యాణ్ గారి ఫ్యాన్స్ ఏదో జరిగిందని తెలిస్తే వెళ్లి కలిశా. అటువంటి నా అభిమానులకు జరిగితే వెళ్లకుండా ఎలా ఉంటాను? డబ్బు గురించి కాదు వాళ్లకు అండగా ఉంటామని చెప్పడానికి వీడియో విడుదల చేశా” అని చెప్పారు.

# అట్టహాసంగా ప్రారంభమైన పత్రీజీ ధ్యాన మహా యాగం-3

### విశేష సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్న మాస్టర్లు, ధ్యానులు







**ఆమనగల్లు, డిసెంబర్ 21 (అక్షర గళం) :** కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలోని కైలాసపురి మహేశ్వర మహాపిరమిడ్ లో ‘పత్రీజీ ధ్యాన మహా యాగం-3’





కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం వైభవోపేతంగా కొనసాగనుంది. డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన మొదటి రోజు కార్యక్రమాల్లో 225 గంటల అఖండ ధ్యానం పరిణిత పత్రీ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో ధ్యానులు, మాస్టర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ధ్యాన సాధన చేసారు. ‘పత్రీజీ ధ్యాన మహా యాగం-3’కు ఆహ్వానిస్తూ ‘పత్రీజీ చైతన్య జ్యోతి రథయాత్ర’ తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. బ్రహ్మర్షి పత్రీజీ జన్మదినం రోజైన నవంబర్ 11న కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహాపిరమిడ్ లో రథయాత్ర ప్రారంభమై అనంతరం తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి విస్తృతంగా ప్రచారం నిర్వహించింది.

పర్యటనను విజయవంతంగా పూర్తిచేసుకొని ‘పత్రీజీ ధ్యాన మహా యాగం-3’ శనివారం మహేశ్వర మహాపిరమిడ్ కు చేరుకోగా మాస్టర్లు, ధ్యానులు ఘనస్వాగతం పలికారు. భారీ ఊరేంగిపు నిర్వహించి నృత్యాలు చేస్తూ నినాదాలు చేస్తూ పత్రీజీ చైతన్య జ్యోతి రథయాత్రకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పరిణిత పత్రీతో పాటు మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ సభ్యులు, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.



అక్షరగళం TV



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

## తెలంగాణ రౌండప్

ఆదివారం - 22 డిసెంబర్ 2024 - పేజీలు

## అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలి

**-మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం**



**కల్వకుర్తి డిసెంబర్ 21 (అక్షర గళం ):** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో 13వ వార్డులో టి ఎస్ ఐ డిసి సీసీ రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ సౌజన్య జనార్ధన్ రెడ్డి తో కలిసి శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం మాట్లాడుతూ పుర పరిధిలోని అన్ని వార్డులలో సీసీ రోడ్డు పనులు డ్రైనేజ్ పనులను నాణ్యతయుతంగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తాహెరలి, ముజీబ్, షకీల్, కాలనీవాసులు విశ్వనాథం రామస్వామి సోమనాథం బుచ్చయ్య శివ వేణు సిమ్మయ్య యాషియా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన



కల్వకుర్తి డిసెంబర్ 21 (అక్షర గళం ): కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడిం పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మీడియాకు తెలిపారు కల్వకుర్తి పట్టణంలోని సీఎం కప్ పురస్కరించుకొని ఆదివారం ఉదయం 6 గంటలకు అథ్లెటిక్ పోటీలను ప్రారంభిస్తారని అదేవిధంగా మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామంలో ఉదయం 11 గంటలకు నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభిస్తారని తెలిపారు మధ్యాహ్నం ఒంటిగంటకు శుభం కన్వెన్షన్ హాల్లో క్రిస్మస్ వేడుకలతో పాటు విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరవుతున్నట్లు పేర్కొన్నారు కౌన్సిలర్లతోపాటు ప్రజా ప్రతినిధులు నాయకులు హాజరుకావాలని కోరారు.

## దళితుడు స్పీకర్ కుర్చీలో ఉంటే

# చూడలేక దాడులా

**- జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి**




**అక్షరగళం చేర్యాల ప్రతినిధి :** దళితుడు స్పీకర్ కుర్చీలో కూర్చుంటే చూసి ఓర్వలేక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాడులకు పాల్పడుతున్నారని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాలలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రెండు పార్టీల మధ్య ఏదైనా చర్చ జరిగినప్పుడు వాగ్వాదం జరుగుతుందని ప్రతిపక్షాలు నిరసన తెలియజేయడం తప్పు కాదని కానీ బోద్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ స్పీకర్ పై పేపరు చింపి విసిరితే అది అదనుగా తీసుకొని ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద గౌడ్లు స్పీకర్ అంటే గౌరవం లేకుండా ప్రవర్తించారని అన్నారు. ఈ సంఘటనతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలన్న ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఎవరినైనా రెచ్చగొట్టడం హరీష్ రావు తో పాటు ఆయన మామ కెసిఆర్ కు కూడా మొదటి నుండి అలవాటేనని అన్నారు. ఉద్యమ సమయంలో డ్రామా ఆడి ఎంతోమంది యువకులు ప్రాణ త్యాగం చేసుకోవడానికి కారకులయ్యారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి కెసిఆర్ కుర్చీలో కూర్చొని పేరుకు ఆరు నెలలు ఉపముఖ్యమంత్రి గా దళితున్ని ఉంచి పదవి గుంజుకున్నారని విమర్శించారు. దళితులకు ఆ పార్టీ చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ హయాంలోనే దళితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి, మంచాల చిరంజీవులు నాయకులు , దాసరి శ్రీకాంత్,అందె నాని, గూడెం మహేష్, సంతోష్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆరుట్ల వినీత్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రపతి పర్యటన విజయవంతంలో

# అధికారుల పాత్ర అభినందనీయం

**-అధికారులను అభినందించిన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం,**

మేడ్చల్ కలెక్టరేట్ ,.అక్షరగళం:భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన విజయవంతం చేయడంలో జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారుల పాత్ర ఎంతో అభినందనీయమని వారు ఎంతో బాధ్యతాయుతంగా వారి విధులు నిర్వహించారని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతంఅన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది శనివారంతో ముగియడంతో ఆమె ఢిల్లీకి బయల్దేరిన అనంతరం కలెక్టర్ గౌతం మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న హకీంపేట విమానాశ్రయానికి చేరుకొన్నప్పటి నుంచి ఐదు రోజుల పాటు తిరిగి వెళ్ళేంత వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఒకరినొకరు సమన్వయం చేసుకొంటూ ఎంతో బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించారని పర్యటన విజయవంతంలో వారి భాగస్వామ్యం ఎంతగానో ఉందని అభినందించారు. రాష్ట్రపతి రానున్న నేపథ్యంలో ఆయా శాఖల అధికారులకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో ఎంతో కృషి



చేశారని తెలిపారు. అలాగే పోలీసు అధికారులు, సిబ్బంది , జిల్లా రెవెన్యూ శాఖ, సమాచార, రహదారులు, విద్యుత్తు, అటవీ శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, సివిల్ సప్లయి, అగ్నిమాపక శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పని చేయడం వల్లే రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా ముగిసిందని ఈ



విషయంలో పర్యటన ప్రారంభం నుంచి మొదలుకొని ముగిసేంత వరకు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బంది అందరికీ కలెక్టర్ గౌతం అభినందనలు తెలిపారు

# రాష్ట్రపతికి వీడ్కోలు..





**మేడ్చల్, అక్షరగళం:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికై మంగళవారం హైదరాబాదుకు విచ్చేసిన సంగతి తెలిసిందే... రాష్ట్రపతి పర్యటన విజయవంతంగా ముగంచుకొని శనివారం హకీంపేట విమానాశ్రయంలో ఢిల్లీకి బయల్దేరారు. తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, భారత గనుల మంత్రిత్వ శాఖ కిషన్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకమారి, మేడ్చెల్ మల్కాజగిరి జిల్లా కలెక్టరు గౌతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు ఘనంగా వీడ్కొలు పలికారు.

# విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలి



**కుత్బుల్లాపూర్, అక్షరగళం:** విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని డిప్యూటీ మేయర్ ధన్ రాజ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లు అన్నారు. శనివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ లు ముఖ్య అతిధులుగా నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన మ్యాథ్స్ మేళాలో పాల్గొన్నారు. మొదటిగా విద్యార్థులు గణిత శాస్త్రనికి సంబంధించిన వివిధ పరికరాలను తయారు చేసి మేళాలో ప్రదర్శించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే గణితంపై ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు.



విద్యార్థి దశ నుంచే గణితంపై దృష్టి సారించి బాలమేధావులుగా ఎదగాలని కోరారు,గణిత శాస్త్రం మానవ, సామాజిక అభివృద్ధిలో ఎంతో ప్రాముఖ్యత కలదని, గణితం లేకుండా మానవ ప్రగతిని, అభివృద్ధిని ఊహించలేమని తెలుపుతూ... విద్యార్థినులు తయారు చేసిన కృత్యాలను తిలకించి, అనంతరం క్విజ్ , రంగోలి, గణిత నమూనాలా ప్రదర్శన వంటి నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రఘునాథ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చంచల్ గూడా జైలును సందర్శించిన ఫుడ్ కమిషనర్



**ఆమనగల్లు, డిసెంబర్ 21 (అక్షర గళం) :** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శనివారం చంచల్ గూడా జైలుని సందర్శించారు. ఈ సందర్భంగా భోజన నాణ్యతని మరియు వంటగది, నిత్యవసర సరుకులను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా లేదా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కారాగారంలో ఉన్నటువంటి ఖైదీలు తయారుచేసే వస్తులను పరిశీలించారు. ఖైదీల ఆరోగ్యాని సంబంధిచిన విషయాలని డాక్టర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వి.ఆనంద్, జి.గోవర్ధన్ రెడ్డి, ఆర్. శారద ఉన్నారు.

## ఇందిరమ్మ గృహ సర్వే అధికారులకు మొబైల్ ట్యాబ్స్ అందించాలి

**- జంతుక శంకర్**



**ఆమనగల్లు, డిసెంబర్ 21 (అక్షర గళం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్వే అధికారులకు మొబైల్ ట్యాబ్స్ అందించాలని సోషలిస్టు విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జంతుక శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే వ్యక్తిగత మొబైలల్లో కుటుంబ వివరాలు నమోదు చేసే ప్రక్రియలో సాంకేతిక కారణాల వల్ల ప్రజలు, పర్యవేక్షణ అధికారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న అధికారులకు మొబైల్ ట్యాబులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపోగు మల్లేష్, నాగిళ్ల లక్ష్మయ్య, మైనార్టీ నాయకులు మోహిన్ తదితరులున్నారు.

## ఆమనగల్ గ్రామర్ హైస్కూల్లో ప్రపంచ ధ్యాన దినోత్సవం



**ఆమనగల్లు, డిసెంబర్ 21 (అక్షర గళం) :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ఆమనగల్ గ్రామర్ హైస్కూల్లో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ధ్యానముద్రలో ధ్యానం చేసి ఆకట్టుకున్నారు. ధ్యాన సాధనతో మానసిక ఉల్లాసం, మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని పాఠశాల నిర్వాహకులు ప్రదీప్ కుమార్, శివలింగం, సంజీవ్ కుమార్, కోట్ల వెంకటేష్ తెలిపారు. చిన్నప్పటి నుండే ధ్యాన సాధన అలవాటు చేసుకోవాలన్నారు. పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులకు ధ్యానం గురించి వివరించడమే కాకుండా సాధన కూడా చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమతి, సమ్రిన్, ఆసియా, జయలక్ష్మి, బాలీశ్వర్, నికిత, మౌనిక, జ్యోతి, అనూష, సునీత, సరస్వతి ఉన్నారు.

## కాంగ్రెస్ తోనే రైతుల అభ్యున్నతి

**- మార్కెట్ కమిటీ డైరక్టర్ శ్రీశైలం**



**ఆమనగల్లు, డిసెంబర్ 21 (అక్షర గళం)** :కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతుల అభ్యున్నతి సాధ్యమని.. వారి కోసం ఒక్క ఏడాదిలో రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ తన పదేళ్ల పాలనలో రైతులను గాలికొదిలేసి.. ప్రస్తుతం ప్రభుత్వాన్ని నిందించడమే లక్ష్యంగా సాగుతోందని మండిపడ్డారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.2 లక్షల పంట రుణమాఫీ పూర్తి చేసి చూపించారన్నారు. ఏక కాలంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు మాఫీ చేశామని.. సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత తమకే దక్కుతుందని చెప్పారు. రానున్న రోజుల్లో 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

## పనిచేసే నాయకులకే పార్టీలో ప్రాధాన్యం

**- కౌన్సిలర్ లక్ష్మణ్**



**అమనగల్లు, డిసెంబర్ 21 (అక్షర గళం) :** బీజేపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేసే నాయకులకు పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత లభిస్తుందని 15వ వార్డు కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీ 188 బూత్ కమిటీ అధ్యక్షుడిగా పద్మ ప్రశాంత్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా టీ. వెంకటేష్ ముదిరాజ్ ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా వారిని శాలువాలతో సత్కరించి నియామక పత్రాలు అందజేసి మాట్లాడుతూ.. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ కు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రూ.5 లక్షల విద్యా నిధి కార్డు ఇస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు శ్రీశైలం, నరేష్, మహేష్, నాగరాజు, పెద్దయ్య, విజయ్, ప్రవీణ్, శివలింగం, వెంకటేష్, లక్ష్మి నారాయణ బిజెపి సీనియర్ నాయకులు మోక్తల వెంకటయ్య, మనోహర్, విష్ణు చారి, బిట్టి సాయిలు, గంజీ వెంకటేష్, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలు అమానుషం

**- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మహేష్**



**ఆమనగల్లు, డిసెంబర్ 21 (అక్షర గళం) :** పార్లమెంట్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించేలా కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అమానుషమని ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్ పేర్కొన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి యువజన సంఘం నాయకులు శనివారం అభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ... అంబేద్కర్ ను జరిగిన అవమానాన్ని అభిషేకంతో కడిగేశామన్నారు. అమిత్ షాను వెంటనే పదవిలో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని మార్చే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని అందులో భాగంగానే అంబేద్కర్ పై హెూం మంత్రి వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు జంతుక శంకర్, భీమయ్య, మైసయ్య, వస్పుల సాయిలు, అబ్దుల్ హాఫీజ్, రమేష్, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో అర్హులకే ఇళ్లు

**- మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం**



**ఆమనగల్లు, డిసెంబర్ 21 (అక్షర గళం) :** ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడమే లక్ష్యమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవ చైతన్య కాలనీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు, సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పేదవారికి ఒక ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు లబ్ధి చేకూరుతుందని వస్పుల శ్రీశైలం ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ హేమలత, కాంగ్రెస్ నాయకులు మల్లెపాకుల జగదీష్, జంతుక గిరి, కర్నే రాజు, జనార్ధన్ మరియు వార్డు మహిళలు, కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఉత్సాహంగా "ఫుడ్ ఫెస్టివల్"



యాచారం, అక్షరగళం :- మండల పరిధిలోని కుర్మిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులే స్వయంగా రకరకాల వంటలతో పాటు చిరుతిళ్లను తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. పులిహోర, చికెన్, జొన్న రొట్టెలు, నువ్వుల లడ్డులు డబుల్ కమీటా, మంచూరియా తదితర వంటకాలు చేశారు. ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి, ఉపాధ్యాయ బృందంతో కలసి విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల వంటలను పరిశీలించి అభినందించారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ యువనేత చింతుల్ల ప్రసాద్**



**యాచారం, అక్షరగళం :** అనుచిత వ్యాఖ్యలతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆమానించారని ఆయనను వెంటనే భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ యువనేత చింతుల్ల ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లౌకిక దేశమైన భారతదేశ ప్రజలపై మనువాద భావజాలాన్ని బలవంతంగా రుద్దేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. దేశ పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ ను అవమానించడం దేశానికి సిగ్గుచేటన్నారు. అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

**- జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి**




**అక్షరగళం చేర్యాల ప్రతినిధి :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం చేర్యాలలో జరిగిన కార్యక్రమంలో చేర్యాల బచ్చన్నపేట మద్దూరు కొమురవెల్లి దూల్మిట్ట మండలాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ చేర్యాల మండలంలో విద్యా వైద్యం విషయంలో రాజకీయం చేయరాదని అది పేదలకు వరమని అన్నారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో చెక్కుల పంపిణీలో కూడా రాజకీయం చేశారని గత సంవత్సరం వచ్చిన చెక్కులను హరీష్ రావు ఆఫీసులో పెట్టుకొని ఇతరుల పేరుపై బ్యాంకులో వేసి లక్షల్లో మోసానికి పాల్పడ్డారని విమర్శించారు. పేదలకు అందే సీఎం రిలీఫ్ ఫండ్ లో కూడా మోసం చేయడం అంటే అంతకంటే దుర్గతి ఏమి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ భానుక శివరాజ్ యాదవ్, సిద్దిపేట జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆగం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, మహదేవుని శ్రీనివాస్, నూకల బాల్ రెడ్డి సాయిలు, లింగాల నర్సిరెడ్డి, చేర్యాల మార్కెట్ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, నాయకులు బంధిగ రాకేష్, అందె నాని బాబు, కర్నా సంతోష్ రెడ్డి , భూమని బాలరాజు, మంచాల చిరంజీవిలు, దాసరి శ్రీకాంత్, భాను, కనకయ్య,కుమార్,మహేష్, మహేందర్ రెడ్డి, లక్ష్మీ, లతా తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న సినీ నటుడు సెల్వరాజ్



**అక్షరగళం చేర్యాల ప్రతినిధి :** కొమురవెల్లి మల్లికార్జున స్వామిని సినీ నటుడు సెల్వరాజ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ ఆధ్వర్యంలో అర్చకులు ఆయనను దీవించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## ఆశాదీప్ రెడ్డి ని కలిసిన ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు అరవింద్ గౌడ్

కల్వకుర్తి డిసెంబర్ 21, (అక్షర గళం ): కల్వకుర్తి మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అరవింద్ గౌడ్ తన జన్మదిన సందర్భంగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆశాదీప్ రెడ్డిని కలిశారు ఈ సందర్భంగా అరవింద్ గౌడ్ కు ఆశాదీప్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.




కల్వకుర్తి డిసెంబర్ 21 (అక్షర గళం ): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కల్వకుర్తి మండలం తో పాటు నియోజకవర్గంలో వైఎస్ జగన్ కటౌట్ ఏర్పాటు చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేసిన జనహృదయనేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.

## వనపర్తి నుండి గచ్చిబౌలికి బస్సు రవాణా సౌకర్యం డిపో మేనేజర్ వేణుగోపాల్




కల్వకుర్తి డిసెంబర్ 21 (అక్షర గళం ): మహబూబ్నగర్ రివిజన్ పరిధిలోని వనపర్తి డిపో నుండి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం గచ్చిబౌలికి ప్రతిరోజు ఉదయం వనపర్తి బస్టాండ్ నుండి నాలుగు గంటల 40 నిమిషాలకు కొత్తకోట బస్టాండు నుండి బయలుదేరి ఔటర్ రింగ్ రోడ్ మీదుగా 8 గంటలకు బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు వనపర్తి డిపో మేనేజర్ శనివారం మీడియాకు తెలిపారు గచ్చిబౌలి కి వెళ్లే ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## " భూ భారతి " తో రైతులకు ఎంతో మేలు

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**



**యాచారం, అక్షరగళం :** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన భూమి హక్కుల రికార్డు కొత్త ఆర్ఓఆర్ చట్టం " భూభారతి " రైతులకు ఎంతో మేలు చేకూరే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్ఓఆర్ చట్టం గ్రామస్థాయిలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. సాదా బైనామాల క్రమబద్ధీకరణ మ్యూటేషన్, భూ రికార్డుల సవరణ, భూ హక్కుల కల్పన ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154